19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 22 ఏప్రిల్ 2025 పేజీలు : 8

### బాధితుల సమస్యలకు

## తక్షణ పరిష్కారానికి చర్యలు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 21 :** బాధితుల సమస్యలకు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటూన్నామని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 13 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి -2లో

### ప్రజా పాలనను విస్మరిస్తున్న

## కాంగ్రెస్ ప్రభుత్వం

- నష్టపోయిన ప్రతి ఎకరానికి రూ.50 వేలు ఇవ్వాలి
- నిజామాబాద్ ఎంపి అరవింద్ ధర్మపురి



చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఎప్రిల్ (21) : ప్రజా పాలనను విస్మారిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వమని,నష్టపోయిన ప్రతి ఎకరానికి రుపాయలు 50 వేల పరిహారం ఇవ్వాలని నిజామాబాద్ ఎంపి అరవింధ్ ధర్మపురి అన్నారు. సోమవారం జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కోజన్ కొత్తూరు గ్రామంలో గత రెండు రోజుల క్రితం కురిసిన అకాల వడగండ్ల వర్షాలకి నష్టపోయిన పంటలను పరిశీలించిన ఎంపీ ధర్మపురి అరవింద్ పరిశీలించారు. ఈసందర్భంగా ఎంపీ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పంట నష్టం పై సత్వరమే సర్వే నిర్వహించి, నష్టపోయిన పంటకి ఎకరానికి 50వేల రూపాయలు నష్టపరిహారం అందజేయాలని కలెక్టర్ -2లో

## ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగాన్ని పరిరక్షించాలి

- రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ తోనే సాధ్యం
- మాజీ మంత్రి జీవన్ రెడ్డి





**చురకలు విలేకరి, బీర్ పూర్, ఏప్రిల్ 21:** ప్రతి ఒక్కరు భారత రాజ్యాంగాన్ని పరిరక్షించాలని, రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్తోనే సాధ్యమని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. సోమవారం బీర్ పూర్ మండల కేంద్రంలోని ఏఐసిసి ఆదేశాల మేరకు జైబాపూ.. జైభీమ్..జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి యాత్రలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజ్యాంగాన్ని పరిరక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత అని, కులమతాలకు అతీతంగా పోరాటంతో చేయడంతోనే అంబేద్కర్ రచించిన రాజ్యాంగంతోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని గుర్తు చేశారు. గత పదేళ్లుగా రాజ్యాంగాన్ని మార్చే కుట్ర జరుగుతుందని, రాజ్యాంగ రక్షణ కోసం ప్రతిపక్ష నేత రాహుల్గాంధీ కృషి చేస్తున్నారన్నారు. తెలంగాణలో పదేళ్ల బిఆర్ఎస్కు అధికారం అప్పగిస్తే తెలంగాణ ప్రజల ఆకాంక్షలను విస్మరించారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ప్రజాపాలన అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం అమలు చేసిన పథకాలతో పాటు నిరుపేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500లకే గ్యాస్ సిలిండర్, రైతుల సాగు చేస్తున్న సన్నరకాల ధాన్యాన్ని క్వింటాల్కు రూ.500 బోనస్అందిస్తున్నామని, దేశంలో ఎక్కడా లేని విధంగా రేషన్కార్డు ఉన్న లబ్దిదారులకు సన్నబియ్యం అందిస్తున్నామన్నారు. పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ రోళ్లవాగు ప్రాజెక్టును పూర్తి చేయలేదని, కేవలం ప్రాజెక్టు అంచనా వ్యయం పెంచి మరో కాళేశ్వరం ప్రాజెక్టుగా మార్చారని విమర్శించారు. త్వరలోనే రోళ్ళవాగు ప్రాజెక్టును పూర్తి చేస్తామని, ఖరీఫ్ పంట నాటికి షటర్లు బిగించి సాగు, తాగునీటిని అందిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ కార్యకర్తల శ్రమతోనే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలకు న్యాయం జరగకపోతే సహించిలేదని, స్థానిక సంస్థల ఎన్నికల్లో -2లో

## రైతులకు మేలు చేసే భూభారతి



**చురకలు విలేకరి, గొల్లపల్లి, ఏప్రిల్ 21:** తెలంగాణ ప్రభుత్వం రైతులకు మేలు చేసే విధంగా భూ భారతి పోర్టల్ ను తీసుకొచ్చినట్లు ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు గొల్లపల్లి మండల కేంద్రంలోని రైతువేదికలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రెవెన్యూ శాఖ తెలంగాణ భూ భారతి కొత్త చట్టం ఆర్ఓఆర్ గురించి ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో పాల్గొనందుకు చాలా సంతోషంగా ఉందని,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూ భారతి కొత్త చట్టాన్ని ప్రారంభించింట్లు తెలిపారు. ప్రజలకు మేలు చేసే ఆలోచనతో ప్రభుత్వం ముందుకు వచ్చి ఇట్టి భూ భారతి చట్టాన్ని రూపొందించడం జరిగిందని,భూములకు రక్షణ కల్పించడానికి తెలంగాణ ప్రభుత్వం భూ భారతి పోర్టల్ను ప్రతిష్ఠాత్మకంగా అమలు చేయడం జరుగుతుందని, దీనివల్ల రైతాంగానికి చాలా మేలు జరుగుతుందని,గత ప్రభుత్వ పాలకులు అనాలోచితంగా తెచ్చిన ధరణి చట్టం ఎన్నో సమస్యలకు కారణమైందని,ఇచ్చిన వాగ్దానం మేరకు ప్రజలకు ఉపయోగపడే పోర్టల్ తీసుకు వచ్చామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వరందన్, ఎంపీడీవో రాంరెడ్డి, ఏవో కరుణ, మార్కెట్ చైర్మన్ భీమ సంతోష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి, అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### భూభారతి చట్టంతో

## రైతులకు ఎంతో మేలు

- కలెక్టర్ డి సత్య ప్రసాద్



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి ,ఏప్రిల్ 21:** మెట్ పల్లి విధిత్ గార్డెన్ లో రాష్ట్ర ప్రభుత్వం ధరణి స్థానంలో నూతనంగా భూభారతి చట్టం రైతుల చుట్టం కొత్తగా ప్రవేశపెట్టిన దానికి రైతులతో అవగాహన సదస్సు ఎమ్మార్వో కార్యాలయం వారు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ డి సత్య ప్రసాద్ మరియు ఆర్డీవో ఎమ్మార్వో ఏఎంసీ చైర్మన్ మున్సిపల్ కమిషనర్ హాజరైనారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ధరణి స్థానంలో భూభారతి చట్టం ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందని గతంలో సవరణ కోసం ఎంతో ప్రాయసపడే వారిని ఇప్పుడు దానికి ఆపిల్ వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగిందని ఇది రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని రికార్డులో తప్పుడు సవరణ రిజిస్ట్రేషన్ మ్యుటేషన్ ప్రక్రియ వ్యవసాయ భూములు రిజిస్ట్రేషన్ మ్యుటేషన్ వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ ఇతర మార్గాల ద్వారా వచ్చిన భూమికి కూడా మ్యుటేషన్ సదా బైనామాల క్రమబద్ధీకరణ రివిజన్ అధికారాలు గ్రామ రెవెన్యూ రికార్డులు రికార్డులను పొందడం జరుగుతుందని రైతులకు ఎంతో మేలు చేస్తుందని గొప్ప కార్యక్రమం రాష్ట్ర -2లో

## బైక్ ఆటో ఢీకొన్న సంఘటనలో ఒకరు మృతి



**చురకలు విలేఖరి వీణవంక ఏప్రిల్ 21 :** వీణవంక మండల పరిధిలోని చల్లూర్-ఐలాబాద్ గ్రామాల మధ్య వీణవంక నుండి కరీంనగర్ వైపు వెళ్తున్న ఆటో ఏపీ15 టీసీ 5802 గల దానికి కరీంనగర్ నుండి వీణవంక వైపు వస్తున్న ఏపీ 29 బి ఎల్ 0382 ప్యాషన్ ప్రో బైక్ నడుపుతున్న డ్రైవర్ అతి వేగంగా,అజాగ్రత్తగా నడిపి ఆటో కి డీ కొట్టగా ఆటో నడుపుచున్న డ్రైవర్ అయిన కర్నాల నాగరాజు కరీంనగర్ అనే అతను రక్త గాయలై సంఘటనా స్థలంలోనే మృతి చెందాడు.బైక్ నడుపుచున్న మర్రి రమేష్ బైక్ పై వెనుక కూర్చున్న మర్రి మల్లేశం కు కూడా గాయాలు అయినవి.మృతుడు నాగరాజు భార్య దేవలక్ష్మి ఇచ్చిన దరఖాస్తు పై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్సై తోట తిరుపతి తెలిపారు.


## మున్సిపల్ కార్యాలయంలో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలి

**-జిల్లా కలెక్టర్‌కు లేఖ రాసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 21 :** జగిత్యాల మున్సిపాలిటీలోని వార్డుల్లో సమస్యల పరిష్కారానికి మున్సిపల్ కార్యాలయంలో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని కోరుతూ మాజీ మంత్రి జీవన్ రెడ్డి జగిత్యాల జిల్లా కలెక్టర్ కు లేఖ రాశారు. స్థానిక సంస్థల పాలకమండళ్ల పదవికాలం ముగియడంతో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుండటంతో ప్రజానీకానికి తాగునీరు, సానిటేషన్, విద్యుత్ దీపాల వంటి సమస్యలు ఎదుర్కొంటున్నారని, ప్రజల సమస్యల పరిష్కారానికి జగిత్యాల మున్సిపాలిటీతో పాటు జిల్లాలోని కోరుట్ల, మెట్ పల్లి, ధర్మపురి, రాయికల్ మున్సిపాలిటీల్లో ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని లేఖలో పేర్కొన్నారు.

## ఘనంగా గౌతమ హైస్కూల్ వార్షికోత్సవ వేడుకలు




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 21 :** జగిత్యాల పట్టణం చెందిన గౌతమ హై స్కూల్ వార్షికోత్సవ వేడుకలు మినీ స్టేడియంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో చైర్మన్ కంది కైలాసం,కరస్పాండెంట్ అన్నపూర్ణ,జిల్లా క్రీడల అధికారి రవి కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి,స్థానిక కౌన్సిలర్లు ,ప్రిన్సిపాల్స్, ఇంచార్జి లు,టీచర్స్,విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బాధితుల సమస్యలకు ...

వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

## భూభారతి చట్టంతో...

ప్రభుత్వం చేపట్టిందని దీనిని రైతులు మంచి గా అవగాహన చేసుకుని వారి సమస్యలు సద్వినియోగం చేసుకోవాలని ,అధికారులు కూడా రైతులకు ఎంతో సహకరిస్తారని అన్నారు.ఈ అవగాహన సదస్సు కార్యక్రమంలో నియోజకవర్గ రైతులు ముఖ్య నాయకులు నియోజకవర్గ ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనను విస్మరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**మొదటి పేజీ తరువాయి...**
ద్వారా ప్రభుత్వాన్ని నివేదిక పంపాలి అని ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం రాష్ట్ర ప్రభుత్వం వినియోగించు కుంటే పంటకు జరిగిన నష్టం పరిహారం అందెదని కానీ రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాని అమలు చేయకుండా ఇప్పుడు రైతులకు నష్టం జరిగిదని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధక్షులు రాచకొండ యాదగిరి బాబు, మండల అధ్యక్షులు బాయి లింగారెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నరేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు, సుకెందర్ గౌడ్ జిల్లా నాయకులు వాడేపల్లి శ్రీనివాస్ ,వెంకట్ రెడ్డి,సదశివ్, రుద్ర శ్రీనివాస్,సుదవేణి మహేష్, తుకారాం గౌడ్, తిరుమల వాసు,శ్రీనివాస్, నవీన్,శ్రీధర్ రెడ్డి, బత్తుల శ్రీనివాస్, మండల నాయకులు సుంచు రణధీర్, పంతగి వెంకటేష్, తిరుమల చారి,రాజ రెడ్డి, మహేష్, సురేష్,వెంకట స్వామి, గణేష్, కౌడా రమేష్,ఆనంతు, రవి, అభి,మల్లేష్, రాజేందర్, రైతులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగాన్ని పరిరక్షించాలి

**మొదటి పేజీ తరువాయి...**
కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీర్పూర్ మండల జైబాపూ... జైభీమ్..జైసంవిధాన్ ఇంచార్జి సంగనబట్ల .దినేష్, బీర్పూర్, సారంగాపూర్ మండలాల అధ్యక్షుడు చేర్పూరి సుభాష్ యాదవ్, రాంచంద్రారెడ్డి, మాజీ ఎంపిపి మసక్తి రమేష్, పిఏసిఎస్ చైర్మన్ నవీన్ రావు, నాయకులు బండ శంకర్, గోపి రాజిరెడ్డి, ముక్క శంకర్, జితేందర్ యాదవ్, మహంకాళి రాజన్న, నర్సింహులు, రాజిరెడ్డి, తిరుపతి, లక్ష్మణ్, అఖిల్, అభిలాష్, మల్లారెడ్డి, గంగాధర్, లక్ష్మణ్, శేఖర్ పాల్గొన్నారు.

# సోషల్ మీడియా, ఏఐ పై అప్రమత్తంగా ఉండాలి

**-త్వరలో హైదరాబాదులో జాతీయ సదస్సు**

**-అర్హులైన జర్నలిస్టులు అందరికీ అక్రిడేషన్ కార్డులు జారీ**

**-తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి**




**చురకలు ప్రతినిధి హైదరాబాద్, ఏప్రిల్, 21:** మీడియా భవిష్యత్ కు ప్రశ్నార్థకంగా సోషల్ మీడియా, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ పట్ల అప్రమత్తంగా ఉండాలని, దీనిపై త్వరలో హైదరాబాదులో జాతీయస్థాయి వర్క్ షాప్ ను నిర్వహిస్తామని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం నాగర్ కర్నూలు జిల్లా సోమశిలలో రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ అధ్యక్షతన జరిగిన టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ మూలంగా భవిష్యత్తులో మీడియా రంగంలో మ్యాన్ పవర్ లేకుండా చేసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అంతేకాకుండా కల్పితాలతో ఏఐ సమాజాన్ని తప్పుదోవ పట్టించే ప్రమాదం పొంచి ఉందని, దీనిపై జర్నలిస్టులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. సోషల్ మీడియా విప్లవం భావ ప్రకటన స్వేచ్ఛకు మంచి వేదిక అయినప్పటికీ దానిని అడ్డుపెట్టుకొని కొన్ని శక్తులు అలజడి సృష్టించడం సహించరానిది అన్నారు. రాజ్యాంగం భావ ప్రకటన స్వేచ్ఛ కల్పించిందే కానీ ఇతరుల స్వేచ్ఛను హరించే హక్కు ఇవ్వలేదన్నారు. గత ప్రభుత్వం రూపొందించిన అక్రిడిటేషన్ జీవో అప్రజాస్వామికంగా ఉందని కొందరు న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో ఆ జీవను రద్దు చేస్తూ గదా అక్టోబర్ మాసంలో హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. దీంతో కొత్త మార్గదర్శకాలు రూపొందించేందుకు కమిటీ వేశామని , అంతేకాకుండా ఆ కమిటీ నివేదికను ప్రభుత్వానికి సమర్పించిందన్నారు. త్వరలో దీనికి సంబంధించిన జీవో విడుదల కాను ఉందని ఆయన స్పష్టం చేశారు. అక్రిడిటేషన్ కార్డుల విషయంలో జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని ఎవరు నమ్మవద్దని, ఈ విషయమై ఎవరు ఆందోళన చెందవద్దని, అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డులు మంజూరు అవుతాయని ఆయన తెలిపారు. అక్రిడిటేషన్ కమిటీలను కూడా త్వరలోనే ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఉద్యమాలతోనే సమస్యలు పరిష్కారం ఉద్యమాలతోనే జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం అవుతాయని ఐజేయు స్టీరింగ్ కమిటీ మెంబర్ దేవులపల్లి అమర్ అన్నారు. ప్రభుత్వాలు ఏవైనా జర్నలిస్టుల పక్షపాతిగా, జర్నలిస్టుల సంక్షేమం కోసం గత 65 ఏళ్లుగా పోరాడుతున్న చరిత్ర తమ సంఘానికే ఉందని అన్నారు. సంఘ నాయకులకు ప్రభుత్వ పదవులు వచ్చినంత మాత్రాన, సంఘ ప్రయోజనాల కోసం కాదని ఆ పదవుల బాధ్యతలు వేరుగా ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. టీయూడబ్ల్యూజే ఐజేయు ఏ ప్రభుత్వానికి, ఏ పార్టీకి అనుకూలం కాదు టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ఏ ప్రభుత్వానికి, ఏ పార్టీకి అనుకూలం కాదని, జర్నలిస్టుల సంక్షేమమే ఏకైక లక్ష్యమని రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ స్పష్టం చేశారు. జర్నలిస్టుల ప్రధాన సమస్యలైన ఇండ్లు ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, అక్రిడిటేషన్ కార్డులు, ఉచిత విద్య తదితర సమస్యలపై ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. తమ సంఘం వినతి మేరకు రాష్ట్ర వ్యాప్తంగా మెడికవర్ ఆసుపత్రుల్లో ఉండే ఆర్థోపెడిక్, గుండె, కిడ్నీ సంబంధిత వ్యాధులకు హెల్త్ కార్డులపై చికిత్స చేసేందుకు ఆసుపత్రి యాజమాన్యం నిర్ణయించడం అభినందనీయమని అన్నారు. గత కార్యవర్గ సమావేశం అనంతరం చేపట్టిన కార్యకలాపాలపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామనారాయణ నివేదిక సమర్పించారు. ఈ సమావేశంలో ఐజేయూ కార్యదర్శి వై నరేందర్ రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యులు నగునూరి శేఖర్, టీయూడబ్ల్యూజే ఉప ప్రధాన కార్యదర్శి కే రాములు, ఉపాధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్ గౌడ్, గాడిపల్లి మధు గౌడ్, పైసల్ అహ్మద్, రాష్ట్ర కార్యదర్శులు గుండ్రాతి మధుగౌడ్, వరకాల యాదగిరి, కే శ్రీకాంత్ రెడ్డి, కోశాధికారి మోతే వెంకటరెడ్డి తో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులు హాజరయ్యారు. రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని విజయవంతంగా నిర్వహించిన నాగర్ కర్నూల్ జిల్లా శాఖను రాష్ట్ర కార్యవర్గం అభినందించింది.

**తీర్మానాలు**

జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర మంత్రులందరికీ యుద్ధ ప్రాతిపదికన వినతి పత్రాలు అందించాలని సమావేశం తీర్మానించింది. సంఘ సంస్థాగత కార్యకలాపాలను మరింత పటిష్టం చేయడానికి రాష్ట్ర బాధ్యులను జిల్లా ఇన్చార్జిలుగా నియమించాలని కార్యవర్గం నిర్ణయించింది. టీయూడబ్ల్యూజే (ఐజేయు)కు అనుబంధంగా ఉన్న ప్రెస్ క్లబ్ ల కార్యకలాపాలను పరిశీలించేందుకు గాను ఆరుగురు సీనియర్లతో కమిటీ ఏర్పాటు చేయాలని కార్యవర్గం నిర్ణయించింది. ఆర్టీసీ బస్సుల్లో జర్నలిస్టులకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేసింది.

# బడిబాట కార్యక్రమం విజయవతంగా నిర్వహించాలి

**-ఇబ్రహింపట్నం మండల విధ్యదికారి మదు**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఎప్రిల్ (21) :** బడిబాట కార్యక్రమం విజయవతంగా నిర్వహించాలని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల విధ్యదికారి మదు అన్నారు.సోమవారం ఇబ్రహింపట్నం మండలంలోని తిమ్మాపూర్ గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో భాగంగా పోస్టల్ ఆవిష్కరించారు.ఈసందర్భంగా ఎంఇఓ మాట్లాడుతూ పాఠశాలలోశిక్షణ పొందిన అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యా బోధన చేస్తున్నామని, అలాగే ఎల్ కేజీ నుంచి ఐదవ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం బోధన ఉంటుందని తెలిపారు.శారీరక మానసిక వికాసానికి యోగ, కరాటే,డాన్స్‌తో పాటు కల్చరల్ ప్రోగ్రామ్‌లు నిర్వహిస్తున్నామని అన్నారు . ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో బోధన ఉంటుందని అధిక ఫీజులు చెల్లించి ప్రైవేటు పాఠశాలలో చేర్పించవద్దని సూచించారు.ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం అందించే ఉచిత పాఠ్య పుస్తకాలు,బట్టలు,రుచికరమైన మధ్యన భోజనం వసతులు ఉంటాయని తెలియజేశారు.అనంతరం విద్యార్థులచే గ్రామంలో ర్యాలీ నిర్వహించి కరపత్రాలు పంచుతూ, విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేరిపించాలని గ్రామస్తులకు వివరిస్తూ ర్యాలీని నిర్వహించారు.మండలంలో బడి బాట నిర్వహించలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుర్రాల విజయలక్ష్మీ,ఉపాధ్యాయులు తులసి వేణుగోపాల్, కల్లూరి నరేష్, అంగన్వాడి టీచర్లు గిరిజ,రత్నమాల, తల్లిదండ్రులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# వేములకుర్తి- ఇబ్రహింపట్నం లింక్ రోడ్డు అనుమతి ఇప్పించండి

**-నిజామాబాద్ ఎంపి అరవింద్‌కు బిజెపి నాయకుల వినతి**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఎప్రిల్ (21) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోనీ వేములకుర్తి-ఇబ్రహీంపట్నం గ్రామాల అటవి మార్గం లో ఆగిపోయిన లింకు రోడ్డుకు అనుమతులు ఇప్పించి పనులు ప్రారంభించేలా చూడాలని సోమవారం నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ను వేములకుర్తి గ్రామ బిజెపి నాయకులు కలిసి వినతిపత్రం సమర్పించారు.ఇబ్రహింపట్నం మండల కేంద్రనికి వెళ్ళె లింక్ రోడ్డు 1.4 కిలో మిటర్ల మేర అటవీ శాఖ అనుమతి లేకుండా మార్గమధ్యంలో అగిపోయిందని దాదాపు 7 సవత్సరాలు గా మండల కేంద్ర కు వెళ్ళె స్కూల్ విధ్యర్థులు,పలు కార్యలయం కు వెళ్ళె ప్రజలకు తివ్రంగా ఇబ్బంది అవుతోందని తమరు చోరవ చుపి పనులు వెంటనే జరిగేలా అటవిశాఖ అనుమతి ఇప్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షుడు రచకోండ యాదగిరి, రాష్ట్ర నాయకులు డాక్టర్ చిటినేని రఘు, మండల అధ్యక్షుడు బాయి లింగరెడ్డి, నాయకులు కోటగిరి వెంకటస్వామి మాలేపు శ్రీనివాస్ , ఆరె రమేష్, పొన్నం గణేష్,సున్నం రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షకొండ, ఎర్దండి సబ్‌స్టేషన్‌లకు విద్యుత్ సరఫరా యధావిధిగా పునరుద్ధరణ

**-విద్యుత్ శాఖ అధికారుల పనితీరు అభినందనీయం**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఎప్రిల్ (21) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలో శుక్ర వారం సాయంత్రం ఇబ్రహీంపట్నం, మేడిపల్లి పడమర సెక్షన్ల పరిధిలో భారీ ఈదురుగాలులు, వడగళ్ల వాన వల్ల 33కెవి లైన్‌లో స్తంభాలు విరిగి వర్షకొండ,ఎర్దండి సబ్‌స్టేషన్‌లకు విద్యుత్ సరఫరా నిలిచిపోయి తాత్కాలికంగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడం జరిగింది.గత రెండున్నర రోజులుగా ఆరు ఏజెన్సీల ద్వారా 40 మంది కార్మికులు అన్ని గ్రామాల్లో పనులు చేపడుతున్నారు. విరిగిన165 స్తంభాలు, పడిపోయిన 24 ట్రాన్స్ఫార్మర్లు వల్ల విద్యుత్ శాఖకు సుమారు రూ.40 లక్షల నష్టం వాటిల్లింది. వీటిని సరిచేసే క్రమంలో అధికారులు,సిబ్బంది యుద్ధ ప్రాతిపదికన శ్రమిస్తున్నారు. సోమవారం మధ్యాహ్నానికి రెండు సబ్‌స్టేషన్ లకు ఇబ్రహీంపట్నం ఫీడర్ నుండి యధావిధిగా విద్యుత్ పున రుద్ధరించారు.ఈ పనుల పర్యవేక్షణలో ఎన్పీడీసిఎల్ జిల్లా ఎస్ఈ శాలియా నాయక్, డీఈలు గంగారాం, రవీందర్, ఏడీఈలు మనోహర్, వరుణ్ కుమార్, జవహర్ లాల్ నాయక్, అంజన్ రావ్, రఘుపతి, ఏఈలు సతీష్, ప్రశాంత్, రవి,వివిధ మండలాల సిబ్బంది పనులు నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా సిబ్బంది,కార్మికుల కృషిని కొనియా డుతూ, మరో రెండు రోజుల్లో పూర్తి స్థాయిలో అన్ని గ్రామాల్లో పునరుద్ధరణ పనులు చేసి పూర్వపు స్థితిని నెలకొల్పు తామని ఎస్ఈ శాలియా నాయక్ పేర్కొన్నారు.విధ్యుత్ శాఖ అధికారుల పనితీరు అభినందనీ యని పలువురు అభినందించారు.

# ఘనంగా పాఠశాల వార్షికోత్సవ వేడుకలు



**చురకలు విలేకరి ఎండపల్లి 21 :** ఎండపల్లి మండలంలోని అంబారిపేట మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి జి. రాంచంద్రం మాట్లాడుతూ అంబారిపేట పాఠశాల అధ్యాపక బృందం కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి కృషి చేస్తున్నారని, జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనలో అంబారిపేట విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచారని అభినందించారు. రాబోయే విద్యా సంవత్సరంలో పాఠశాలలో విద్యార్థుల ప్రవేశాలను పెంచడానికి గ్రామస్తులంతా అధ్యాపక బృందానికి తోడ్పాటు అందించాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు చేసిన సాంస్కృతిక నృత్యాలు పలువురుని ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చారుమతి,ఎండపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యా యులు బొమ్మ కంటి శ్రీనివాస్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ తనుగుల కవిత-సత్యనారాయణ గౌడ్ పాఠశాల ఉపాధ్యాయులు సిరి పురంమల్లయ్య,జి.రమేష్, ఎం.సుధాకర్, జి.రజిత ,జి.మల్లేష్, బి. నాగభూషణం, ఎం.రమ,సిఆర్‌పి రాజారాణి,ఏఎన్ఎం లు బుచ్చమ్మ, చంద్రకళ,ఆశావర్కర్‌లు జాడి లక్ష్మి, గుమ్మడి విజయ,అంగన్ వాడి కార్యకర్తలు కె. గౌరీ మణి, ఎండి. జహేదా, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రముఖులు సముద్రాల రమేష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## వరిధాన్య కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**చురకలు ప్రతినిధి, మెట్‌పల్లి , ఏప్రిల్ 21 :** మెట్‌పల్లి మండలం సత్తక్కపల్లె,మేడిపల్లి గ్రామాల్లో ఐకేపీ వారి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలని ఎమ్మెల్యే సంజయ్ ప్రారంభించారు.రైతులు శ్రమించి పండించిన పంటలను దళారులకు అమ్మి నష్టపోవద్దని ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, మాజీ ఎంపీపీ మారు సాయి రెడ్డి, ఏఈఓ,ఏపిఎం, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు , కాంగ్రెస్ మాజీ పట్టణ అధ్యక్షుడు కుతుబ్ ఉద్దీన్ భాష బీఆర్ఎస్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ప్రభుత్వ విప్ అడ్లూరి



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఏప్రిల్ 21 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కోటిలింగాల, సంకెనపల్లి, ఎండపల్లి మండలం అంబారిపేట, పైడిపల్లి,గోడిశెలపే ట,గ్రామాల్లో ఏర్పాటు చేసినవరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ప్రభుత్వ విప్,ధర్మ పురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ దాన్యం కొనుగోలువిషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసు కోవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ లు గోలి రత్నాకర్,గూడ రాంరెడ్డి ఏఎంసి ఛైర్పర్సన్ గోపికారెడ్డి,సంబంధిత అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని సన్మానించిన కూన గోవర్ధన్



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి, ఏప్రిల్ 21 :** నూతనంగా ఎన్నికైనటువంటి టీ యూ డబ్ల్యూ జే (ఐ జే యూ) ప్రింట్ మీడియా అధ్యక్షులు బూరం సంజీవ్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్, ఉపాధ్యక్షులుగా జంగా విజయ్, సాజిద్ పాషా,కోశాధికారిగా ఎస్.కె మక్సుద్,సహాయ కార్యదర్శులు,పింజరి శివ ,పి. శశికాంత్ రెడ్డి,ఆర్గనైజింగ్ సెక్రటరీ ,ఎం.డి సమియోద్దీన్ , కార్యవర్గ సభ్యులు ముత్యాల రమేష్ ,మహమ్మద్ అఫ్రోజ్ ,షేక్ రఫీ ఉల్లా, సిరికొండ సాగర్,పానిగంటి మహేందర్, బాసెట్టి హరీష్ ,కుర్ర రాజేందర్ ,యానం రాకేష్ కుమార్, యస్.డి సోహెల్ ,ఎం.డి హైమద్ లను ఘనంగా సన్మానించారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను ఉద్దేశించి మార్కెట్ కమిటీ చైర్మన్ కున గోవర్ధన్ మాట్లాడుతూ ప్రజా సమస్యని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ సమస్య పరిష్కారంలో ప్రజలకు ప్రభుత్వం వారధిగా ఉంటూ ప్రజల మన్ననలు పొందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు కుతుబుద్దీన్ పాష, సేవదల్ రాష్ట్ర కార్యదర్శి అందే మారుతి , జిల్లా మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈత సరదా విషాదం కాకూడదు....!

**-గ్రామాల్లో మైకుల్లో చాటింపులు, దండోరాలు**
**-పలుచోట్ల పోలీసుల అవగాహన ఫ్లెక్సీలు ఏర్పాటు**
**-సోషల్ మీడియా వేదికగా విస్తృత ప్రచారం**
**-పిల్లల పరిరక్షణ తల్లిదండ్రుల బాధ్యత**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం ఎప్రిల్ (21) :** పిల్లలకు విద్యాసంవత్సరం ముగియడంతో విద్యార్థులకు ప్రభుత్వం వేసవిసెలవులు ప్రకటించింది. దీంతో విద్యార్థులు తమ తమ ఇళ్లకు చేరుకున్నారు.తమ స్నేహితులతో కలిసి ఆహ్లాదం, ఆనందం కోసం సమీపంలోని చెరువులు,కుంటలు, బావులు, కెనాల్లో ఈత కొట్టి స్నానాలు చేస్తూ సమయం గడుపుతారు. కానీ ఈత సరదా విషాదంగా మిగలకూడదని, పిల్లల పనితీరును తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు గమనించాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమర్ జిల్లాలోని పోలీస్ అధికారులు, సిబ్బందికి ఇదివరకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో మైక్,డప్పు చాటింపు చేసి పిల్లల. తల్లిదండ్రులను అప్ర మత్తం చేశారు. ఎస్సారెస్పీ కెనాల్, చెరువులు, కుంటలు, బావుల వద్ద పలు సూచనలతో కూడి ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. జగిత్యాల జిల్లాలోని ఇబ్రహీంపట్నం మండలం గోదూరు,తిమ్మాపూర్, తిమ్మాపూర్ తండా, బర్దిపూర్,యామపూర్, వేములకుర్తి, ములరాంపూర్, ఎర్దండి, కొమటికోండాపూర్, వర్షకొండ, డబ్బా, అమ్మక్కపేట,ఎర్రపూర్, ఇబ్రహీంపట్నం, కేశాపూర్, కొజన్ కోత్తురు గ్రామాల్లో గ్రామాల ప్రజాప్రతినిధులను, పలు సంఘాల నాయకులను గ్రామాల పిల్లలను అప్రమత్తంగా ఉండేలా చర్యలు చేపట్టాలని మెట్ పల్లి డిఎస్పీ రాములు , సీఐ అనిల్ కుమార్ ఆదేశాల మేరకు రోజు వారిగా పిల్లల తమ మిత్రులతో ఏలా మెదులుతున్నారో పరిశీలించాలని, అవసరమైతే ఆకతాయిలతో స్నేహం చేయకుండా చూసుకోవడం మంచిదని, రోజు పుస్తకాలు, క్రీడాలపై దృష్టి సారించేలా చూసుకోవాలని ఇబ్రహీంపట్నం ఎస్ఐ అనిల్ అవగాహన కల్పించారు.

**తల్లిదండ్రులు తమ పిల్లలను చెరువులు,కాలువలు, కుంటల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.**

**ఇబ్రహింపట్నం ఎస్ ఐ అనిల్**

వేసవికాలంలో పాఠశాలలు, కళాశాలలకు సెలవులు రావడంతో ఎంతో మంది పిల్లలు యువకులు ఎండ వేడి నుంచి సేద తీరటానికి, ఈత నేర్చుకోవడానికి చెరువులు ,కాలువల వద్దకు ఈతకు వెళ్లే అవకాశం ఉన్నందున ఇట్టి క్రమంలో ప్రమాదాలు జరిగి నీటిలో మునిగి ప్రాణ నష్టం జరుగుతుండటం వలన అందరూ ఇట్టి విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఈత సరదా విషాదంగా మారకూడదు ఈత రానివారు బావులు, చెరువుల వద్దకు ఒంటరిగా వెళ్లకూడదని ఈత ను నేర్చుకునే వారు వారి తల్లిదండ్రుల సమక్షంలో నేర్చుకోవాలి.



## ఆదర్శపాఠశాల సమస్యలపై ప్రభుత్వ విప్‌కు వినతి పత్రం



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఏప్రిల్ 21 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కుమ్మరిపల్లె ప్రభుత్వ ఆదర్శపాఠశాల లో అదనపు తరగతి గదుల నిర్మాణం తో పాటు, క్రీడాస్థలం చదును చేయుటకు తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణప్రసాద్, అధ్యాపక బృందం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మన్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు.దీనికి విప్ అడ్లూరి సానుకూలంగాస్పందిస్తూ,విద్యా ర్థుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుంద ని,త్వరలోనే పాఠశాలను సంద ర్శించి సమస్యల పరిష్కారం కోసం చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు ప్రిన్సిపాల్ కృష్ణప్రసాద్ తెలిపారు.సమస్యలపై సానుకూలంగా స్పందించి నందుకు విప్ అడ్లూరికి కృతజ్ఞతలు తెలిపారు.

## తోటి పాత్రికేయుడి కుటుంబాన్ని పరామర్శించిన టీయూడబ్ల్యూజేఐజేయు నాయకులు



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , ఏప్రిల్ 21 :** మెట్ పల్లి ఆంధ్రజ్యోతి విలేకరి పెరుమాండ్ల స్వామి గౌడ్ అమ్మ గంగు ఇటీవల మరణించగా సోమవారం టీయూడబ్ల్యూజేఐజేయు అధ్యక్షులు బూరం సంజీవ్, ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ అజీమ్ లు వారి కుటుంబ సభ్యులను సతక్కపల్లిలో పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపి చిత్రపటానికి నివాళులు అర్పించారు.మృతి కి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమం లోఉపాధ్యక్షులు జంగా విజయ్, సాజిద్ పాషా,కోశాధికారి ఎస్.కె మక్సుద్,సహాయ కార్యదర్శులుగా, పింజరి శివ ,పి. శశికాంత్ రెడ్డి,ఆర్గనైజింగ్ సెక్రటరీ ,ఎం.డి సమియోద్దీన్ , కార్యవర్గ సభ్యులు ముత్యాల రమేష్ ,మహమ్మద్ అఫ్రోజ్ ,షేక్ రఫీ ఉల్లా, సిరికొండ సాగర్,పానిగంటి మహేందర్, బాసెట్టి హరీష్ ,కుర్ర రాజేందర్ ,యానం రాకేష్ కుమార్, యస్.డి సోహెల్ ,ఎం.డి హైమద్ లు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులను పరిశీలించిన కమిషనర్ మారుతి ప్రసాద్



**చురకలు ప్రతినిధి,కోరుట్ల ఏప్రిల్,21 :** కోరుట్ల మున్సిపల్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుద్ధ్య నిర్వహణ పనులను కమిషనర్ మారుతీ ప్రసాద్ పరిశీలించారు. ముందుగా వివిధ అవార్డులలో తనిఖీ చేసి చెత్త తరలింపు వాహనాల డ్రైవర్లతో మాట్లాడారు. వాహనాల రిపేర్లు, చెత్త సేకరణ ఫ్లోరింగ్ పాయింట్లు, ప్రతిరోజూ చెత్త తరలింపు జరిగే ప్రక్రియను వాహనాల డ్రైవర్లను కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. చేపల మార్కెట్, మటన్ మార్కెట్ తదితర ప్రాంతాలలో విద్యుత్ సమస్యల డ్రైనేజీ కాల్వల సమస్యలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. తాగునీటి సరఫరా, నీటి నాణ్యత అంశాలను కమిషనర్ ప్రత్యక్షంగా పరిశీలించారు.మంచినీటి సరఫరా, నాణ్యత, ఇతర సమస్యలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట డి ఈ ఈ. సురేష్, ఏ ఈ.అరుణ్, లక్మి, సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్ ఉన్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో



**చురకలు ప్రతినిధి,కోరుట్ల, ఏప్రిల్,21 :** చిన్న మెట్టుపల్లి గ్రామంలో ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో వోదెల రామకృష్ణ. కొలతల ప్రకారము ప్రతి ఒక్కరు కూలి వేతనంగా 307 రూపాయలు పడేవిధంగా పనిచేయాలని తెలిపారు. పని ప్రదేశంలో త్రాగే నీరు, మెడికల్ కిట్ ఉండాలని సెక్రెటరీని ఆదేశించారు. అనంతరము పల్లె ప్రకృతి వనము, నర్సరీ, హెల్త్ సెంటర్, నీటి సరఫరా లేని ప్రాంతాలలో ప్రత్యామ్నాయాలను పరిశీలించడం జరిగింది. వీరి వెంట ప్రేమలత కార్యదర్శి, రవి కరోబార్ జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఫ్లెక్సీ చింపిన దుండగులను కఠినంగా శిక్షించాలి



**చురకలు విలేకరి, రాయికల్, ఏప్రిల్ 21 :**

రాయికల్ పట్టణంలోని కొమురం భీమ్ చౌరస్తాలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఫోటోతో కో ఆప్షన్ సభ్యులు మహేందర్ బాబు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని చించివేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు అన్నారు. అకారణంగా ఎమ్మెల్యే ఫోటో ఫ్లెక్సీని చించివేసిన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు చేపట్టాలని పోలీస్ స్టేషన్లో సోమవారం ఫిర్యాదు చేశారు. అనంతరం రాయికల్ ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఎమ్మెల్యే అభిమానులు ఏర్పాటు చేసిన పాత్రికే యుల సమావేశంలో మాట్లాడుతూ రాయికల్ మండలంలో పార్టీలకతీతంగా కలిసి ఉండే ప్రజల మధ్య కొందరు అక్కస్సుతో ఫ్లెక్సీ చింపి వివాదాన్ని సృష్టించడం సరికాదన్నారు. ఇలాంటివి పునరావృతం కాకుండా పార్టీలకతీతంగా అందరూ స్పందించాలని కోరారు. ప్రభుత్వంతో కలిసి ఎమ్మెల్యే సంజయ్ పనిచేస్తున్నారన్న ఉద్దేశంతో ఓర్వలేక అక్కసుతో బ్యానర్ చింపిన దుండగులను గుర్తించి కఠినంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాయికల్ మండల చరిత్రలో ఇలాంటి చర్యలు ఎప్పుడు జరగలేవని రాజకీలకు అతీతంగా సామరస్యంగా ఉంటామని ఇలాంటి చర్యలు పునావృతం అయితే మేము కూడ ప్రతికార చర్యకు పూనుకుంటామని హెచ్చరించారు. శనివారం రాత్రి 11 గంటల తర్వాత ఎవరో దుండగులు అరాచక వాదులు కావాలని ఫ్లెక్సి లను చింపి వేసినట్లు తెలిస్తోందని అట్టి ఫ్లెక్సి బ్యానర్ లు ప్రేమ్ లతో ఉంటాయి కావున వాటిని కావాలని మాయం చేసినట్లు తెలుస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అభిమానులు రవీందర్ రావు,కోల శ్రీనివాస్,గన్నే రాజారెడ్డి,రవిందర్ రెడ్డి,మన్నెగుండ్ల నర్సయ్య,బత్తిని రాజేశం,జక్కుల చంద్రశేఖర్,బెజ్జంకి మోహన్,మరి పెల్లి శ్రీనివాస్ గౌడ్,అనుపురం శ్రీనివాస్, సాయిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రైతు లింగన్న కుంటుబానికీ బీఆర్ఎస్ పార్టీ 1 లక్ష చెక్కు అందచేత



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఎప్రిల్ (21) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తున్న రైతురుణమాఫీ కాలేదన్న ఆవేదనతో ఇటీవల ఆత్మహత్య చేసుకున్న పిట్టల లింగన్న కుటుంబసభ్యులను ఇటీవల రైతు ఆత్మహత్యల అధ్యయన కమిటీ సభ్యులు పరామర్శించగా రైతు కుటుంబానికి అండగా ఉండేందుకు టిఆర్ఎస్ పార్టీ అందజేస్తున్న రూపాయల చెక్కును రైతు కుటుంబానికి కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ రైతు కుటుంబ సబ్యులకు అందింది భరోసా కల్పించారు.భవిష్యత్ లో మరింత అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఇక్కడ భిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కంతం రమేష్, నేమరి సత్యనారాయణ,ఎలాల ధశరథ్ రెడ్డి, నోముల లక్ష్మారెడ్డి, ఎలేటి చిన్నారెడ్డి, జాజాల జగన్ రావు,జెడి సుమన్, అలిశెట్టి మోహన్, బద్దం గోపి తదితరులు ఉన్నారు.

# కన్నుల పండువగా శ్రీ మల్లికార్జునస్వామి కల్యాణోత్సవం

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 21 :** ఎల్లారెడ్డిపేట మండలం దుమాల గ్రామంలోని శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో దుమాల యాదవ సంఘం ఆధ్వర్యంలో సోమవారం శ్రీ మల్లికార్జున స్వామి గొల్లకేతమ్మ మేడలమ్మ కళ్యాణ్ మహోత్సవం కన్నుల పండుగ గా జరిగింది.స్థానిక యాదవ్ సంఘం ఆధ్వర్యంలో మహిళలు ఇంటికో బోనం మెత్తారు. దుమాల గ్రామం నుండి ఊరేగింపుగా డప్పుచప్పుల్లతో ఒగ్గు కళాకారులు యాదవ సంఘం సభ్యులు కలిసి నృత్యాలు చేస్తూ శ్రీ మల్లికార్జున స్వామి ఆలయం వరకు పెద్ద ఎత్తున ఊరేగింపుగా వెళ్లారు.ఒగ్గు కళాకారులు పట్నాలు వేసి ప్రత్యేక పూజలు చేశారు అనంతరం సంఘం సభ్యులు మహిళలు పట్నం చుట్టూ ప్రదక్షణలు చేశారు,



అనంతరం యాదవ సంఘం సభ్యులు మహిళలు ఒగ్గు కళాకారులు పాడి పంట పిల్ల జెల్లాను సల్లంగా చూడాలని తమ జీవాలను కాపాడాలని తమను అభివృద్ధి పరచాలని కోరుతూ అగ్ని గుండంలో నడిచారు.శ్రీ మల్లికార్జున స్వామి గొల్ల కేతమ్మమేడలమ్మ కళ్యాణ మహోత్సవంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య , బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, ఏఎంసీ వైస్ ప్రెసిడెంట్ గుండా డి రామ్ రెడ్డి డైరెక్టర్ గొల్ల కురుమ యాదవ సంఘం ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాయ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి బాల్రెడ్డి, ఎద్ద రాజ్ కుమార్ గంట బుచ్చాగౌడు ప్రభు కుమార్ యాదవ్, అనవేని రవి యాదవ్ రమేష్ యాదవ్, యాదవ సంఘం అధ్యక్షులు పయ్యావుల లక్ష్మీనారాయణ యాదవ్, మాజీ అధ్యక్షులు బాలయ్య యాదవ్, గుర్రం మహేష్ యాదవ్, ఉల్లి ఎల్లం యాదవ్ ఎండి షకీన్, ఒగ్గు పూజారులు మొగుళ్ల గోపాల్ యాదవ్, మొగుళ్ళ మధు యాదవ్, చెరుకూరి శ్రీశైలం యాదవ్ , సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి సెస్ డైరెక్టర్ కృష్ణ హరి, మాజీ జెడ్పిటిసి సభ్యులు చీటీ లక్ష్మణరావు, ఏ ఎం సి మాజీ చైర్మన్ గుల్లపెల్లి నరసింహారెడ్డి పాల్గొని తిలకించారు,.యాదవ సంఘం సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్య లభిస్తేనే పాఠశాలకు గుర్తింపు

**-ఆర్ జి 3 జిఎం నరేంద్ర సుధాకర్ రావు**

**-అంగ రంగ వైభవంగా కృష్ణవేణి ఆవిష్కార్ 2.0 వేడుకలు**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 21 :** పాఠశాలల్లో నాణ్యమైన విద్య లభిస్తేనే ఆ పాఠశాలకు మంచి గుర్తింపు వస్తుందని సింగరేణి సంస్థ ఆర్.జి.3 జి ఎం .సుధాకరరావు అన్నారు.రామగిరి మండలంలోని కల్వచర్ల, సెంటనరీ కాలని లో గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు ఆవిష్కార్ 2.0 పేరుతో ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలలో భాగంగా దాదాపు 800 మంది విద్యార్థిని, విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ



ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా హెల్మెట్ అవగాహన మీద చేసిన నృత్యం, బెట్టింగ్ అప్ వలన కలిగే అనర్థాలు, వాటి వలన వాళ్ళ పిల్లలు పడే బాధలు నాటకం రూపంలో ప్రదర్శన చేసిన విద్యార్థినులను అందరూ అభినం దించారు. పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి వేడుకను ఉద్దేశించి మాట్లాడుతూ ఆవిష్కార్2.0 అనగా మేము రెండు ఆవిష్కరణలు చేయబోతున్నామని ఒకటి వచ్చే విద్యా సంవత్సరం సిబిఎస్ ఇ కరికులం ను ప్రవేశ పెట్టడం, రెండవది వచ్చే జనవరి మాసం కల్లా నూతన భవనం లోకి పాఠశాలను మార్చడం అని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బర్ల శ్రీనివాస్ పాఠశాల ప్రణాళిక లో భాగంగా పాఠశాల స్థాపించిన ఈ 14 సంవత్సరాలలో వారు అందుకున్న విజయాలు, చేరుకున్న లక్ష్యాలను వివరించారు. కార్యక్రమ ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆర్ జి -3 జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర్ రావు , మాట్లాడుతూ పాఠశాలలో మంచి ఫలితాలు వస్తేనే పాఠశాలకు గుర్తింపు వస్తుందని పేర్కొన్నారు. అలాగే ప్రైవేట్ పాఠశాలల్లో పూర్తిస్థాయిలో సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కోరారు. మండల విద్యాధికారి కొంరయ్య , ఉమ్మడి కమాన్ పూర్ మండల మాజ జడ్పిటిసి సభ్యులు గంట వెంకట రమణ రెడ్డి మరియు రస్స నాయకులు మాట్లాడుతూ ఈ 14 సంవత్సరాలలో పాఠశాల అందుకున్న విజయాలు, లక్ష్యాల పట్ల హర్షం వ్యక్తం చేశారు. అదే విధంగా వారు వచ్చే విద్యా సంవత్సరం ఆవిష్కరిస్తున్న కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల డైరెక్టర్స్ అనిల్ కుమార్ రెడ్డి, రంజిత్ రెడ్డి, ప్రెస్ మిత్రులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అశ్రు నయనాలతో గొల్లపల్లి మాజీ సర్పంచ్ అంత్యక్రియలు

**-పలు పార్టీల నాయకుల గ్రామస్థుల నివాళులు**

**-గ్రామ పంచాయతీ కార్యదర్శి,సిబ్బంది ఆనంద రెడ్డిభౌతిక కాయాన్ని దర్శించి కన్నీటి నివాళి**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 21 :** ఎల్లారెడ్డిపేట మండలం లోని రాచర్లగొల్లపల్లి మాజీ సర్పంచ్ ముత్యాల ఆనందరెడ్డి బ్రెయిన్ స్ట్రోక్ తో ఆదివారం హైదరాబాద్లోనిఆసుపత్రి లో మరణించగా ఆయన మృతదేహాన్ని సోమవారం తెల్లవారు జామున గొల్లపల్లి లోని స్వగృహానికి తరలించారు.ఆయన





మృతి చెందారన్న సమాచారం అందు కున్న బంధువులు, మిత్రులు,వివిధ పార్టీలకు చెందిన నాయకులు ,రెడ్డి సామాజిక వర్గం ప్రజల అధిక సంఖ్యలో తరలివచ్చి ఆనందరెడ్డి భౌతిక కాయాన్ని దర్శించి నివాళులు అర్పించారు. గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ పరిశుద్య కార్మికులు,గ్రామ పంచాయతీ కార్యదర్శి,సిబ్బందిఆయనా భౌతిక కాయాన్ని కడసారిగా చూసి అశ్రు నివాళులు అర్పించారు.జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షులు గుండారం కృష్ణారెడ్డి ,మాజీ జడ్పీటిసి చీటీ లక్ష్మణ్ రావు, ఏ ఎం సి మాజీ చైర్మెన్ కొండ రమేష్ గౌడ్ ,తిమ్మాపూర్ ఫ్యాక్స్ వైస్ చైర్మెన్ బుగ్గ కృష్ణ మూర్తి ,కాంగ్రెస్ పార్టీ నాయకులు గిరిధర్ రెడ్డి,రవీందర్ రెడ్డి తోపాటు గ్రామానికి చెందిన పలువురు మాజీ సర్పంచులు,వివిధ పార్టీల నాయకులు,కార్యకర్తలు,రెడ్డి సంఘం నాయకులు,సభ్యులు అధికంగా ఆనందరెడ్డి అంతిమ యాత్రలో పాల్గొని అంతిమ సంస్కారం పూర్తిచేసి గ్రామాని కి ఆయన చేసిన అభివృద్ధి, సేవలను గుర్తుచేసుకునిఘన నివాళి అర్పించారు.

## తహసిల్దార్ను సన్మానించిన బిజెపి నాయకులు



**చురకలు ప్రతినిధి కమాన్ ఏప్రిల్ 21 :** మంత్రి తాసిల్దార్ గా ఇటీవలే బాధ్యతలు స్వీకరించిన గిరవైన కుమారస్వామిని బిజెపి నాయకులు పెద్దపల్లి జిల్లా అధికార ప్రతినిధి పోతనమైన క్రాంతి కుమార్ మర్యాదపూర్వకంగా సోమవారం కలిశారు. ఇటీవల కుమారస్వామి బదిలీపై మంథనికి రాగా ఆయనను బిజెపి పెద్దపల్లి జిల్లా అధికార ప్రతినిధి మరియు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా డైరెక్టర్ పోతన వేన క్రాంతి మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు.అలాగే శుభాకాంక్షలు తెలియజేశారు. క్రాంతి తో పాటు నారమాలకృష్ణ పాల్గొన్నారు.

## జీవిత భీమాపై అవగాహన కల్పించాలి

**-ఏజిఎం గంగుల సతీష్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 21 :** జీవిత బీమా పై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలి అని నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కరీంనగర్ ఏరియా శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ మేనేజర్ గంగుల సతీష్ అన్నారు.ఇటీవలే ఏరియా జనరల్ మేనేజర్ సురేష్ నిజామాబాద్ కు బదిలీ కాగా ఆయన స్థానంలో సతీష్ బాధ్యతలను స్వీకరించారు. దీంతో సతీష్ ను డివిజనల్ మేనేజర్ వెంకటేష్ మంథని బ్రాంచ్ మేనేజర్ మల్లెతుల శ్రీనివాస్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు.అలాగే ఆయనను పూలబొకే అందించి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. లైఫ్ ఇన్సూరెన్స్ తో వారికి భీమా కలిగేలా తెలపాలని అన్నారు. అలాగే ప్రతి రైతుకు ప్రభుత్వ ఉద్యోగులకు ప్రైవేటు ఉద్యోగులకు వ్యాపార వాణిజ్యవేతలకు ఇన్సూరెన్స్ పై అవగాహన కల్పిస్తే వారికి ఇన్సూరెన్స్ చేయించుకునే ఆలోచన వస్తుందని అన్నారు.ప్రతి ఒకరికి ఇన్సూరెన్స్ కలిగేలా అవగాహన కల్పించాలని కోరారు.

## గీత కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 21 :** గీత కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మాజీ ఎంపీపీ మల్యాల రామ్ చంద్రం గౌడ్, గౌడ సంఘం అధ్యక్షుడు నగునూరి నరసయ్య గౌడ్ అన్నారు. కమాన్ పూర్ మండలంలోని పిల్లి పల్లె వద్ద గల ఎల్లమ్మ గుడి వద్ద బీసీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ మరియు ప్రొబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ మంథని వారి ఆధ్వర్యంలో కమాన్ పూర్ జూలపల్లి పే రాపల్లి పెంచికలపేట గ్రామాల్లోని గౌడ వృత్తిదారులకు సోమవారం కాటమయ్య రక్షకవచ్ కిట్ లపై అవగాహన కల్పించారు. ఇట్టి శిక్షణలో తాటి చెట్టు పై నుండి ప్రమాదవశాత్తు జారి పడి మరణించకుండా శాశ్వత అంగవైకల్యం ప్రమాదాలు జరగకుండా శిక్షణ ఇచ్చి వారికి కాటమయ్య రక్షణ కవచ్ ఇవ్వడం జరిగింది. ఇట్టి అవగాహన కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై సాయి కుమార్ మరియు సిబ్బంది మహేందర్, శ్యామ్, నిరంజన్, శ్రీనివాస్ ,రవి ,రెహమాన్, తోపాటు గీత కార్మికులు రంగు సత్యం గౌడ్, వెంగలి రాజయ్య గౌడ్, వెంగలి తిరుపతి గౌడ్, గట్టు సదయ్య గౌడ్, పొన్నం వెంకన్న గౌడ్ ,తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిష్మతి సంస్థల సమూహంలో వార్షికోత్సవ వేడుకలు

**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ ఏప్రిల్ 21 :** ఉత్తర తెలంగాణలోని ప్రముఖ విద్యా కేంద్రమైన జ్యోతిష్మతి గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ తన వార్షిక దినోత్సవం, ఉత్సవ్  కరీంనగర్‌లోని తన క్యాంపస్‌లో అత్యంత ఉత్సాహంగా మరియు వైభవంగా జరుపుకుంది.ఈ కార్యక్రమంలో శ్రీ ప్రఫుల్ దేశాయ్, ఐఏఎస్ , అదనపు కలెక్టర్, కరీంనగర్, వి కామాక్షి ప్రసాద్, డైరెక్టర్, రీసెర్చ్ & డెవలప్‌మెంట్,JNTUహైదరాబాద్, గౌరవ అతిథిగా పాల్గొన్నారు. వారి స్ఫూర్తిదాయకమైన ప్రసంగాలు విద్యార్థులను విద్యా మరియు వృత్తిపరమైన నైపుణ్యాన్ని కొనసాగిస్తూ ఆవిష్కరణ, నాయకత్వం మరియు సామాజిక బాధ్యతను స్వీకరించేలా ప్రోత్సహించాయి.శ్రీ ప్రఫుల్ దేశాయ్ గారు తన ప్రధాన ప్రసంగంలో సంపూర్ణ విద్య యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. కేవలం ఇంజనీర్లు మరియు వృత్తినిపుణులనే కాకుండా భావి బాధ్యతగల పౌరులను తీర్చిదిద్దడంలో సంస్థ చేస్తున్న కృషిని కొనియాడారు.




విద్యా మరియు పరిశోధనలు రెండింటిలోనూ జ్యోతిష్మతి సాధించిన స్థిరమైన పురోగతిని సంస్థ యొక్క సన్నిహిత విద్యావేత్త ప్రొఫెసర్ వి కామాక్షి ప్రసాద్ గారు ప్రశంసించారు. జాతీయ విద్యా ప్రాధాన్యతలకు అనుగుణంగా మరియు పరిశోధన-ఆధారిత అభ్యాసనా సంస్కృతిని పెంపొందించడంలో సంస్థ యొక్క ప్రయత్నాలను ఆయన అభినందించారు.విద్యార్థులు నిరంతర విద్యాభ్యాసనను కొనసాగిస్తూ,నూతన సాంకేతిక ఒరవడికలను పునికిపుచ్చుకొని తమ లక్ష్యాలను సాధించాలని అభిలాషించారు.జ్యోతిష్మతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ & సైన్స్ ప్రిన్సిపల్ డాక్టర్ టి. అనిల్ కుమార్ గారు వార్షిక నివేదికను సమర్పించడంతో కార్యక్రమం ప్రారంభమైంది, గత సంవత్సరం విద్యావిషయక విజయాలు, నియామకాలు, పరిశోధన ఫలితాలు మరియు సహ-కరిక్యులర్ ఎక్సలెన్స్‌ను విషద పరిచారు.ఈ సభకు చైర్మన్ శ్రీ జె. సాగర్ రావు గారు అధ్యక్షత వహించి, సంస్థ యొక్క భవిష్యత్తు పట్ల తన దృక్పథాన్ని పంచుకున్నారు మరియు అకడమిక్ నాణ్యత మరియు మౌలిక సదుపాయాలను నిరంతరం మెరుగుపరచడానికి యాజమాన్యం యొక్క నిబద్ధతను పునరుద్ఘాటించారు. సెక్రటరీ&కరస్పాండెంట్ శ్రీ జె. సుమిత్ సాయి గారు ఈ కార్యక్రమానికి తమ అభినందనలు తెలియజేశారు. సాయంత్రం జరిగిన బహుమతుల పంపిణీ కార్యక్రమం ముఖ్యాంశాలలో ఒకటి, ఇక్కడ ఇంటర్-కాలేజియేట్ టెక్నికల్ మరియు స్పోర్ట్స్ పోటీలు మరియు ఇంట్రా-కాలేజ్ సాంస్కృతిక పోటీలలో విజేతలకు ట్రోఫీలు, పతకాలు,నగదు బహుమతులు మరియు ప్రశంస పత్రాలతో సత్కరించారు.ఈ కార్యక్రమాల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉత్సవ్ 2025 కేవలం విజయాల వేడుక మాత్రమే కాదు, జ్యోతిష్మతి విద్యార్థి సంఘాన్ని నిర్వచించే ప్రతిభ, ఐక్యత మరియు ఆత్మ యొక్క శక్తివంతమైన ప్రదర్శన.సంగీతం, నృత్యం, ద్వారా తమ కళానైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ విద్యార్థులు రంగురంగుల సాంస్కృతిక ప్రదర్శనలతో వేడుకలు ముగిశాయి.

# అక్రమాలకు పాల్పడే ప్రైవేటు పాఠశాలలపై చర్య తీసుకోవాలి

**చురకలు విలేఖరి,కరీంనగర్ ఏప్రిల్ 21 :** ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రం వాసు,జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిని విష్ణు, మానకొండూర్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు అరవింద్ తొర్తి, అభినవ్, రాహుల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు సోమవారం కరీంనగర్ రూరల్ మండల విద్యాధికారి భద్రయ్యకు వినతి పత్రం సమర్పించారు.జిల్లాలోని అనేక ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని, ఇబ్బడిముబ్బడిగా ఫీజులు పెంచుతూ



బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్నాయని వారు ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ఫీజుల కంటే అధికంగా వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల పై ఆర్థికభారం మోపుతున్నారని వారు పేర్కొన్నారు. అధిక  ఫీజులు వసూలు చేయడమే కాకుండా తమ వద్దనే పాఠ్యపుస్తకాలు కొనాలని షరతు విధిస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని వారు పేర్కొన్నారు. అధిక ఫీజుల వసూలు, పాఠ్యపుస్తకాల విక్రయాల వంటి అక్రమాలకు పాల్పడుతున్న ప్రైవేటు పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.ప్రైవేటు పాఠశాలలపై అధికారుల నియంత్రణ లేకపోవడంతోనే ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల అక్రమాలు నిర్నిరోధంగా సాగుతున్నాయని, ఇప్పటికైనా చర్యలు తీసుకోని పక్షంలో సమస్య తీవ్రతను మానకొండూర్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చి అక్రమాలకు పాల్పడే ప్రైవేటు పాఠశాలలపై చర్యల కోసం ఆందోళనను తీవ్రతరం చేస్తామని వారు పేర్కొన్నారు.సదరు పాఠశాలలపై చర్య తీసుకోని అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతామని వారు స్పష్టం చేశారు.

## భూభారతి సమావేశానికి

# రైతులు తరలి రావాలి

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 21 :** కమాన్ పూర్, రామగిరి, మండలాల్లో జరిగే భూభారతి చట్టంపై అవగాహన సదస్సుకు రైతులు భారీ ఎత్తున తరలి రావాలి అని కమాన్ పూర్ వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులు ఇనగంటి భాస్కరరావు ఒక ప్రకటనలో కోరారు.రామగిరి మండలంలోని సింగరేణి కమిటీ హాల్లో ఉదయం 10 గంటలకు ఈ సమావేశం నిర్వహించడం జరుగుతుందని అనంతరం కమాన్ పూర్ మండలంలోని నాగారం రైతు వేదిక వద్ద భూభారతి చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ అవగాహన సదస్సుకు



పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష హాజరవుతారని పేర్కొన్నారు. కావున ఉమ్మడి కమాన్ పూర్ మండలం తో పాటు రామగిరి మండలాల రైతులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

# సింగరేణి హైస్కూల్‌లో డంప్ మెన్ & ట్రిప్ మెన్ పోస్టులకు వ్రాత పరీక్షలు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 21 :**

స్థానిక 8 ఇంక్లైన్ కాలనీ లోని సెక్టార్-3 సింగరేణి కాలిరీస్ ఉన్నత పాఠశాలలో 11 ఇంటర్నల్ డంప్ మెన్ &ట్రిప్ మెన్ పోస్టులకు వ్రాత పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎస్ఓటు జిఎం శ్రీ ఏం.రాముడు గారు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ వ్రాత పరీక్షలకు 110 మంది అంతర్గత అభ్యర్థులు దరఖాస్తు చేసుకొని 109 మంది పరీక్షలకు హాజరైనారుఈ కార్యక్రమంలో డిజిఎం (పర్సనల్) & అధికార ప్రతినిధి ఎస్. అనిల్ కుమార్, డిజిఎం ఐఇ మురళీకృష్ణ, మరియు పాఠశాల హెడమాస్టర్ ఎన్. సుందర్ రావు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 21 :** ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి  గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు  గోగూరి మాధవి శ్రీనివాస్ రెడ్డిల కూతురు సౌమ్య రెడ్డికి రాజేష్ రెడ్డితో జరిగిన వివాహ మహోత్సవంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.నిండు నూరేళ్లు చిలుక గోరింకల కలకాలం సుఖ సంతోషాలతో జీవించాలనినూతన వధూవరులను వారు  ఆశీర్వచనాలు  అందజేశారు.ఈ వివాహ మహోత్సవంలో బ్లాక్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాయ్,  నాయకులు బండారి బాల్ రెడ్డి, గోగూరి శంకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,  ముచ్చా రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 23న గుండారం కళాశాలలో ఉద్యోగ మేళా

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 21 :** కమాన్ పూర్ మండలంలోని గుండారం గ్రామంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈనెల 23 బుధవారం నాడు జాబు మేళ ఉద్యోగ మేల నిర్వహించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ కాశీ మల్ల సుధాకర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. హైదరాబాదుకు చెందిన ఎం ఎస్ ఎన్ లేబరేటరీ ఆధ్వర్యంలో ఈ జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇందులో ఇంటర్ ఎంపీసీ బైపిసి చదివి 20 ఏళ్ల లోపు వయస్సు గలవారు అర్హులనే పేర్కొన్నారు. ఎంపికైన వారికి నెలకు 15 వేల వేతనంతో పాటు ఉచిత వసతి భోజన సౌకర్యం ఉంటుందని పేర్కొన్నారు. ఉద్యోగం చేస్తూ డిగ్రీ చదివే అవకాశాన్ని కంపెనీ కల్పిస్తుందని ఆసక్తి గలవారు బుధవారం ఉదయం 9:30 గంటలకు గుండారంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హాజరుకావాలని నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## అందరికీ ఆదర్శప్రాయుడు అల్తాఫ్ అహ్మద్



**చురకలు విలేఖరి,కరీంనగర్ ఏప్రిల్ 21 :** అందరికీ ఆదర్శ ప్రాయుడుగా మసులుకుంటు అల్తా అహ్మద్ ఉంటారని  మండల విద్యాధికారి శ్రవణ్ కుమార్,హెచ్ఎం బొలగం శ్రీనివాస్ అన్నారు. సోమవారం బోయిన్ పల్లి మండలంలోని స్తంభంపల్లి హై స్కూల్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అల్తాఫ్ అహ్మద్ సోమవారం  ఉద్యోగ విరమణ కార్యక్రమం జరిగింది .ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈఓ శ్రవణ్ కుమార్ , విలాసాగర్ హైస్కూల్ హెచ్ ఎం బొలగం శ్రీనివాస్ మాట్లాడుతూ తలలో నాలుకలాగా మెదులుతూ ,వృత్తినిబద్ధతతో ఎంతో ఓపికగా సహనంతో విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిన అల్తాఫ్ అహ్మద్  సేవలు మరువలేనివని ఆయన శేష జీవితం ఆయురారోగ్యాలతో సుఖంగా కొనసాగాలని వారు అన్నారు. అల్తాన్ అహ్మద్ ఉద్యోగ ప్రస్తానం 1990 మార్చి 13 నుంచి ఉపాధ్యాయులు గా చేరి వివిధ ప్రాంతాలలో పనిచేసి ,మంచి పేరు ప్రఖ్యాతలు ఆయా గ్రామాల ప్రజల నుంచి పొందారని ,ప్రతి ఉద్యోగి ప్రజల హృదయాల్లో నిలిచేలా విధులు నిర్వర్తించాలని అందరకు నిదర్శనమే అల్తాఫ్ అహ్మదాని వారన్నారు ఈ కార్యక్రమంలో  ఇంచార్జీ హెచ్ ఎం నరోత్తంరెడ్డి,విలాసాగర్ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం మల్లేశం ,వెంకట హనుమాన్ ,పిడి ప్రభాకర్,జూనియర్ అసిస్టెంట్ షఫీద్దీన్ , సిఆర్పిలు తిరుపతి, రాంప్రసాద్ తో పాటు ఉపాధ్యాయులు ,గ్రామస్తులు,పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్, సానిటరీ ఇన్స్పెక్టర్‌కు ఘన సన్మానం



**చురకలు ప్రతినిధి,కోరుట్ల ఏప్రిల్ 21 :** జగిత్యాల జిల్లా కోరుట్ల మున్సిపల్ కమిషనర్ అల్లే మారుతి ప్రసాద్, సానిటరీ ఇన్స్పెక్టర్ బాలే అశోక్ లను సోమవారం ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం, మాల యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 5 న డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, ఈనెల 14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను మున్సిపల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి జయంతి, వర్ధంతి వేడుకలను కూడా ఇకనుండి ఇదేవిధంగా నిర్వహించాలని వారు కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మహనీయుల జయంతి, వర్ధంతి వేడుకలు అందరి సహకారంతో ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ రాష్ట్ర నాయకులు బలిజ రాజరెడ్డి, ఉయ్యాల నర్సయ్య, మాల సంఘ అధ్యక్షుడు పొట్ట లక్ష్మణ్, డివిజన్ అధ్యక్షుడు ఉయ్యాల శోభన్, గోరుమంతుల సత్తయ్య, బలిజ సంతోష్ కుమార్, సామల్ల వేణుగోపాల్, కండ్లే మైకల్, బద్ది మురళీధర్, జాగిలం భాస్కర్ తదితరులు ఉన్నారు.

# ఉపాధి హామీ మహిళలకు అవగాహన



**చురకలు విలేకరి, ఎండపల్లి, ఏప్రిల్ 21 :** జిల్లా మహిళా శిశు సంక్షేమ, వికలాంగులు మరియు వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో ఎండపల్లి మండలం మరేడుపల్లి గ్రామంలో పంచాయతీ సెక్రెటరి హఫీజ్ అద్వర్యంలో సోమవారం ఉపాది హామీ మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులో బాలికల రక్షణ, విద్య, లింగ నిర్ధారణను నివారించేందుకే బేటీ బచావో.. బేటీ పడావో' పథకాన్ని ప్రభుత్వం అమలుచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళలపై పిల్లలపై జరుగుతున్న లైంగిక వేధింపులు వాటిపై పని చేస్తున్న చట్టాలు, టోల్ ఫ్రీ నెంబర్స్, మహిళలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలు మొదలైన అంశాలను గురించి అవగాహన కల్పించారు. మహిళలపై పిల్లలపై జరుగుతున్న లైంగిక వేధింపులు వాటిపై పని చేస్తున్న చట్టాల కోసం పని చేసే సఖి (181) సెంటర్ యొక్క సేవలు, వివాహ నమోదు చట్టం సమానత్వం టోల్ ఫ్రీ నెంబర్స్, మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, సేవింగ్స్ , ప్రధాన మంత్రి జీవనజ్యోతి, ప్రధానమంత్రి అటల్ పెన్షన్ యోజన, సురక్ష బీమా యోజన, సుకన్య సమృద్ధి యోజన మొదలైన అంశాలను గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్ర జెండర్ స్పెషలిస్ట్ సుచరిత, పంచాయతీ సెక్రెటరి మొహమ్మద్ హాఫీజ్,ఫీల్డ్ అసిస్టెంట సురేశ్, కారోబారు లక్షినారాయణ,ఉపాధి హామీ మహిళలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ ఆహ్వానాల అందజేత



**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఏప్రిల్ 21 :** కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పిలుపు మేరకు ఈ నెల 27వ తేదీన హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో జరగబోయే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు హాజరు కావాలని మెట్ పల్లి గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సన్నధం అవుతున్న యువతను బిఆర్ఎస్ యూత్ నాయకులు కలిసి ఆహ్వాన పత్రికలు అందించారు. ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు చంద్రశేఖర్ రావు,మాజీ కౌన్సిలర్ కిషోర్, బిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి మేడిచెల్మెల నాని,ఆకుల ప్రవీణ్,నోముల శివ,మొరపు తేజ,నరేష్,శ్యామ్,అర్జున్,నిమ్మ తదితరులు పాల్గొన్నారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు



**చురకలు విలేకరి, మల్లాపూర్, ఏప్రిల్ 21 :** రైతులు ఆరుగాలం పండించిన పంటలను దళారులను నమ్మి మోసపోవద్దని మల్లాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ అంతడ్పుల పుష్పలత నర్సయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని పాత ధామ్ రాజ్ పల్లి కొత్త దాంరాజ్ పల్లి గ్రామాల్లోని వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ వెంపేట నర్సారెడ్డి, పుంద్రు లక్ష్మారెడ్డి, కొత్తూరు నారాయణ, రాజేందర్, రాజం, శ్రీనివాస్, పాదం భూమేష్ పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి క్విజ్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



**చురకలు విలేకరి, రాయికల్, ఏప్రిల్ 21 :** సమగ్ర శిక్ష,రాష్ట్రీయ ఆవిష్కార్ అభియాన్ లో భాగంగా సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో జరిగిన క్విజ్ పోటీలలో రాయికల్ మండల కుమ్మరి పెల్లి పాఠశాల విద్యార్థులు షేక్ హమీద్ ద్వితీయ స్థానం,గుమ్మడి అక్షిత్ తృతీయ స్థానం సాధించినట్లు మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభా నైపుణ్యాలను వెలికితీయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం క్విజ్ పోటీలను నిర్వహిస్తున్న అన్నారు.ఉత్తమ ప్రతిభ కనబరిచిన కుమ్మరి పెల్లి పాఠశాల విద్యార్థులకు జిల్లా విద్యాధికారి రాము చేతుల మీదుగా మెడల్, జ్ఞాపిక, ప్రశంస పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మండల ఉపాధ్యాయుల సంఘ నాయకులు అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కడకుంట్ల అభయ్ రాజ్, ఉపాధ్యాయులు బెజ్జంకి హరికృష్ణ,కడకుంట్ల వినోద్ కుమార్ లు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో స్నేహభావం పెంపొందుతుంది




**చురకలు విలేకరి, మల్లాపూర్, ఏప్రిల్ 21 :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్లాపూర్ విద్యార్థులకు మండల కేంద్రానికి చెందిన గడ్డం సోమరెడ్డి వాలీబాల్ కిట్లను సోమవారం పంపిణీ చేసి మాట్లాడారు క్రీడలతో స్నేహబావం పెంపొందుతుందని, క్రీడల్లో ప్రోత్సాహించాలనే ఉద్దేశంతో కిట్లను అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చంద్రమోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు, భాస్కర్, సురేష్, నర్సయ్య, శివరాం, సలీం, సౌజన్య, సాజిద్, రమేష్, గడ్డం శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆది శ్రీనివాస్‌ను సన్మానించిన జువ్వాడి కృష్ణారావు



**చురకలు ప్రతినిధి,కోరుట్ల ఏప్రిల్,21 :** ప్రస్తుతవేములవాడ శాసనసభ్యుడు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాజీ వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు భారత పౌరసత్వం పై చేసిన న్యాయపోరాటం లో దేశ అత్యున్నత న్యాయస్థానం ఆది శ్రీనివాస్ కు అనుకూలంగా తీర్పునివ్వడం చెన్నమనేని రమేష్ భారత పౌరుడు కాదు అని పేర్కొన్న సంగతి విధిత మె ఆది శ్రీనివాస్ కు 25 లక్షలు చెల్లించాల్సిందిగా అదేవిధంగా న్యాయ ప్రాధికారిక సంస్థకు 5 లక్షల రూపాయలు రమేష్ బాబు చెల్లించాల్సిందిగా గతంలో ఇచ్చిన తీర్పులో దేశ సర్వోన్నత న్యాయస్థానం పేర్కొనగా ఈరోజు హైదరాబాద్ లో రమేష్ బాబున్యాయవాదులద్వారఆది శ్రీనివాస్ కు 25 లక్షల రూపాయలు చెల్లించారు ఈ సందర్భంగా జువ్వడి క్రిష్ణరావు ఆది శ్రీనివాస్ ను శాలువాతో సన్మానించి అభినందించారు ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు విలేకరులతో మాట్లాడుతూ భారత పౌరసత్వం లేనప్పటికి చె న్నమనేని రమేష్ బాబు తప్పుడు అఫిడవిట్ సమర్పణ ద్వారా శాసనసభ్యునిగా ఎన్నికై ప్రభుత్వ నుండి జీతభత్యాల రూపంలో తీసుకున్న డబ్బులు మొత్తం రాష్ట్ర ప్రభుత్వం రికవరీ చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావుతోపాటు బొమ్మ శ్రీరాం చక్రవర్తి పాల్గొన్నారు.

## నల్లమట్టి పంట పొలాలకు ఎరువుగా ఉపయోగపడుతుంది

**-మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్**



**చురకలు ప్రతినిధి,కోరుట్ల ఏప్రిల్,21 :** కోరుట్ల పట్టణములోని తాళ్ల చెరువు పూడికతీతలో భాగంగా నల్లమట్టి కావలసిన వారు కోరుట్ల మున్సిపల్ కార్యలయంలోని ఇంజనీరింగ్ సెక్షన్ లో సంప్రదించగలరు అని కోరుట్ల మున్సిపల్ కమిషనర్ మారుతీ ప్రసాద్ తెలిపారు.వారు మాట్లాడుతూ ఒక క్యూబిక్ మీటర్ మట్టి కి రూ: 162.56 లను డిడి తీసి కార్యలయంలో అందజేయగలరు అని నల్లమట్టి పంట పొలాలకు ఎరువులాగా ఉపయోగ పడుతుందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## టీయూడబ్ల్యూజే మెట్‌పల్లి ప్రెస్‌క్లబ్ ప్రింట్ మీడియాఎన్నికలు ఏకగ్రీవం

**-సహకరించిన సీనియర్ రిపోర్టర్‌కు ఘన సన్మానం**



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి ఏప్రిల్ 21 :** పట్టణంలోని ప్రెస్ క్లబ్ ( టీయూడబ్ల్యూజే ఐజేయు మెట్‌పల్లి ప్రెస్‌క్లబ్ ఫ్రంట్ మీడియా).కార్యవర్గ సమయము ఫిబ్రవరి 12 నాడు ముగియగ. రెండు నెలల నుండి అధ్యక్ష కార్యదర్శుల,కార్యవర్గం ఎన్నిక కొరకు. నువ్వా నేనా అంటూ ఉత్కంఠంగా అభ్యర్థులు ఎన్నికల రేసులో ఉండగా.ఎట్టకేలకు ఎన్నికలు గత రెండు రోజుల క్రితం ఏప్రిల్ 20న.అభ్యర్థులు నామినేషన్ లు వేస్తుండగా.సీనియర్ రిపోర్టర్ దాసం కిషన్ (మనం దినపత్రిక మెట్ పల్లి డివిజన్ ఆర్సి ఇంచార్జ్).యూనియన్ సభ్యులతో మాట్లాడి సభ్యులందరిని మెప్పించి. అధ్యక్ష కార్యదర్శులతో పాటు, కార్యవర్గం మొత్తాన్ని ఏకగ్రీవంగా ఎన్ను కొనేందుకు సభ్యులకు సహకరించినందుకు ఆయనను కార్యవర్గం అందరూ కలిసి ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్యులందరూ ఒకరికి ఒకరు విలువలు ఇచ్చి పుచ్చుకోవడం వల్లే ఏకగ్రీవ ఎన్నిక సాధ్యమైంది అన్నారు.

# 27న గులాబీదండు కదలి రావాలి

**-చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**



**చురకలు విలేకరి, మల్యాల, ఏప్రిల్ 21 :** ఈ నెల 27న వరంగల్‌లో జరుగనున్న బిఆర్ఎస్ రజతోత్సవ సభకు జనాన్ని తరలించేందుకు నాయకులు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని, సభకు ప్రజలు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మల్యాల మండల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సోమవారం మల్యాల మండలం కేంద్రంలో బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేసారు. మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్క హామీని కూడా సంపూర్ణంగా అమలు చేయకుండా ఆపసోపాలు పడుతుందని విమర్శించారు. ఈ 16 నెలల కాలంలో రైతులు,కార్మికులు, సామాన్య ప్రజలు, ఉద్యోగులు, విద్యార్థులు, సబ్బండ వర్గాలు అనేక కష్టాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్నీ వర్గాలను మోసం చేసి బూటకపు మాటలతో అరాచక పాలన చేస్తున్నారని విమర్శలు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తే, ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారని ప్రజలంతా గమనిస్తున్నారని, రాబోయే ఏ ఎన్నికైనా బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమన్నారు. రజతోత్సవ సభకు బయలుదేరే ముందు గ్రామాల్లో గులాబీ జెండాలు ఆవిష్కరించాలని, అనంతరం ప్రజలతో కలిసి సభకు పెద్ద ఎత్తున తరలిరావాలని సూచించారు.

# పరిమితిని మించిన వైద్యం చేస్తే కఠిన చర్యలు



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, ఏప్రిల్ 21 :** గ్రామీణ ప్రాంతాలలోని ఆర్ఎంపీ వైద్యులు రోగులకు ప్రథమ చికిత్స మాత్రమే అందించాలని పరిమితిని మించిన వైద్యం చేయకూడదని చేస్తే కఠిన చర్యలు తప్పవని మండల వైద్యాధికారి డాక్టర్ అంజీత్ రెడ్డీ అన్నారు. ఈ మేరకు సోమవారం మండల వైద్యాధి కారి డాక్టర్ ఎల్లాల అంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సారెస్పీ ఫంక్షన్ హాల్లో మండల పరిధిలోని ఆర్ఎంపీలకు వారి విధులు మరియు పరిధులకు సంబం ధించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అంజీత్ రెడ్డి మాట్లాడుతూ ఆర్ఎంపీ వైద్యులు ఎవరు కూడా రోగులకు ఐవి ఫ్లూయిడ్స్ పెట్టడం, ఇంజక్షన్ల చేయ కూడదని ప్రథమ చికిత్స మాత్రమే రోగికి చేయాలని సూచించారు. ప్రధానంగా గ్రామీణ వైద్య ఆరోగ్య సలహాదారులు ఆయా హాస్పిటల్స్ పేర్లతో బోర్డులను ప్రదర్శించకూడదని క్లినిక్‌లు, హాస్పిటల్,వైద్యశాల,ఆరోగ్య సంరక్షణ కేంద్రం దవాఖాన వంటి పేర్లు ఎట్టి పరిస్థితిలో వాడకూడదని అన్నారు. యాంటీ బయోటిక్స్ సూచించకుండా ప్రభుత్వ నిబంధనలు పాటించాలని, మెడికల్ షాపులు చెల్లుబాటు అయ్యే ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు అమ్మకూడదన్న ప్రభుత్వ నిబంధనలను పాటించాకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని సూచించారు.

# జిల్లా స్థాయి క్విజ్ పోటీల్లో సత్తా చాటిన చిన్నారులు



**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 21 :** రాష్ట్రీయ ఆవిష్కార్ అభియాన్‌లో భాగంగా జిల్లా స్థాయిలో నిర్వహించిన గణితం, సైన్స్ క్విజ్ పోటీలలో బుగ్గారం మండలం శేకల్ల, బుగ్గారం ప్రాథమిక పాఠశాల చిన్నారులు ప్రథమ, ద్వితీయ బహుమతులు సాధించి శభాష్ అనిపించుకున్నారు. జగిత్యాల రూరల్ మండలం పోరండ్ల ప్రాథమిక పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి క్విజ్ పోటిల్లో పాల్గొని. పల్శికొండ వర్షిత్ ధ్వితీయ స్థానం సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యా యులు ఎన్నం రాంరెడ్డి తెలిపారు. శేకల్ల ప్రాథమిక పాఠశాలకు చెందిన అనన్య (3వ తరగతి ) జట్టు ప్రథమ బహుమతి గెలుచుకోగా, బుగ్గారం ప్రాథమిక పాఠశాలకు చెందిన ముద్దం మహాశ్రీ (5వ తరగతి ) జట్టు ద్వితీయ బహుమతి సాధించారు. జిల్లా విద్యాధి కారి రాము చేతుల మీదుగా జ్ఞాపికలు, ప్రశంస పత్రాలు అందుకున్నారు. కాగా జిల్లా స్థాయిలో రాణించిన చిన్నారులను మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు, కాంప్లెక్స్ ప్రధానఉపాధ్యాయులు మోహన్ రెడ్డి,సిఆర్పి పురుషోత్తం, ప్రధానోపాధ్యాయులు శ్రీలత,సంపత్, ఉపాధ్యాయులు శ్రీధర్,ప్రకాష్,ప్రభాకర్, లక్ష్మీ,శ్రీలత,రవికుమార్,త్రివేణి, కమిటీ సభ్యులు,గ్రామస్తులు అభినందించారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 21 :** ప్రభుత్వ పాఠశాలలో సుశిక్షితులైన ఉపాధ్యాయుల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని బుగ్గారం మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని గోపులాపూర్ ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో ముందస్తు బడిబాట కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ ముందస్తు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరం చిన్నారులను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని పిల్లల తల్లిదండ్రులను కోరారు. పిల్లలకు ఆటపాటలతో కూడిన ఒత్తిడికి లోను కానీ నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలలో మాత్రమే అందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కృష్ణ కుమార్, ఉపాధ్యాయుడు తిరుపతి, సి అర్ పి పురుషోత్తం, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆలయం వైపు వాహనాలు రాకుండా కంచె ఏర్పాటు



**చురకలు విలేకరి, ధర్మపురి, ఏప్రిల్ 21 :** ధర్మపురిలోని శ్రీలక్ష్మీ నరసింహా స్వామి ఆలయం ముందు వరకు భక్తుల వాహనాల రాకతో ఇబ్బందులు అవుతుందని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టి కి తీసుకెళ్లగా ఆయన సూచన మేరకు ఆలయం ముందు వరకు భారీ వాహనాలు వెళ్లకుండా స్థానిక, నంది,చౌక్,ఆర్యవైశ్య సత్రం,బ్రాహ్మణ సంఘము వద్ద మున్సిపల్ కమిషనర్ సహకారం తో కంచెలు ఏర్పాటు చేసినట్లు ఆలయ చైర్మన్ జక్కు రవీందర్ తెలిపారు. ఆలయం ముందు వరకు భారీ వాహనాలు రావడంతో భక్తులకు, వ్యాపారులకు ఇబ్బందులు పడుతున్నారని, కంచె ఏర్పాటుతో సమస్యలు ఉండవని పేర్కొన్నారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి



**-ఐకెపి సెంటర్లను సందర్శించిన జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్**

**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, ఏప్రిల్ 21 :** వరి ధాన్యం కొనుగోలను వేగవంతం చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూడాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ సంబధిత అధికారులను ఆదేశించారు. సోమవారం మెట్ పల్లి మండలంలోని మెట్లచిట్టాపూర్, విట్టం పెట్ గ్రామాల్లోని ఐకెపి,పడి కేంద్రాలను సంబధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినప్పటి నుంచి ఎన్ని క్వింటాలు స్వీకరించారని సెంటర్ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యంలోని తేమశాతం పరిశీలించి త్వరత్వరగా తూకం వేసి పూర్తి చేయాలని సూచించారు. అనంతరం రోజు వారీగా సెంటర్లోకు ధాన్యం ఎంత మొత్తంలో వస్తుంది అడిగి తెలుసుకొని కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని అన్నారు .ఇందులో ఆర్డీఓ శ్రీనివాస్, డిఆర్డిఓ రఘువరన్,తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఓ మహేశ్వర్,మండల వ్యవసాయధికారి దీపిక, ఏపిఎం వియోచన, అధికారులు రైతులు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య



**చురకలు విలేకరి, మల్లాపూర్, ఏప్రిల్ 21 :** ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని మండల విద్యాధికారి కె.దామోదర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో బడిబాట కరపత్రావిష్కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు సమన్వయంతో బడిబాట కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మిల్చర్ రెడ్డి, వెంకటరమణ, రాజిరెడ్డి, భూమేశ్వర్, ముజబీర్, జైపాల్, అంగన్వాడీ టీచర్స్ లావణ్య, స్వరూప, స్నేహ లత, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నృసింహుని దర్శించిన జాయింట్ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్



**చురకలు విలేకరి, ధర్మపురి, ఏప్రిల్ 21 :** ప్రముఖ పుణ్యక్షేత్రం ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ జాయింట్ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ చిదుర రమేష్ కుటుంబ సభ్యులతో స్వామి వారిని దర్శించుకున్నారు. ప్రధాన ఆలయంతో పాటు అన్ని అనుబంధ ఆలయాల్లో పూజలు నిర్వహించారు. అర్చకులు వారికి తీర్థ ప్రసాదములు అందజేసారు. ఆలయ చైర్మన్ స్వామి వారి శేష వ... కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రథమ అధ్యక్షులు పుల్లూరి సత్యనారాయణ, కరీంనగర్ పట్టణ వాసవి సేవా కేంద్రం ఉమ్మడి కరీంనగర్ జిల్లా లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ చిదుర సురేష్ , తదితరులు పాల్గొన్నారు.